# రెడ్డి సేవా సమితి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలి

బండి వెంకట్‌రెడ్డి పిలుపు

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :**

పానగల్ మండల రెడ్డి సేవా సమితి భవన రెండవ అంతస్తు నిర్మాణ పనులను ప్రారంభించేందుకు గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పానగల్ మండల అధ్యక్షుడు ఎద్దుల ప్రతాప్‌రెడ్డి, కొల్లాపూర్ తాలూకా సంఘ నాయకుడు అన్నారం అచ్చుతరెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, మండల స్థాయి కమిటీ సభ్యులు, రెడ్డి సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ తాలూకా రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు బండి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, సమాజ అభివృద్ధి కోసం నిర్మిస్తున్న రెడ్డి సేవా సమితి భవనాలు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రాలుగా ఉపయోగపడతాయని అన్నారు. సమితి మరింత బలోపేతం కావడానికి ప్రతి రెడ్డి సోదరుడు తన వంతు సహకారం అందించాలని కోరారు.



పానగల్ మండల భవన నిర్మాణానికి అందరూ సహకరించడం అభినందనీయమని పేర్కొంటూ, ఇదే స్ఫూర్తితో ప్రతి మండలంలో రెడ్డి సేవా సమితి భవనాల నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజ ఐక్యత, సేవా భావంతో చేపడుతున్న కార్యక్రమాలకు అందరి సహకారం అవసరమని తెలిపారు. అనంతరం భవన నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు రెడ్డి సేవా సమితి నాయకులు, సభ్యులు, గ్రామాల నుంచి వచ్చిన రెడ్డి సోదరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కి ఆర్థిక సహాయం అందజేత



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:**

మండలం గాధిర్యాల గ్రామానికి చెందిన మంగలి అంజమ్మ భర్త ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న పుట్టపహడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2001 2002 పదవ తరగతి చదువుకున్న మిత్ర బృందం గురువారం నాడు మరికల్ మండలం రాకొండ గ్రామంలో అంజమ్మ ఉంటున్న ఆమె అత్తగారి ఊరిలో ఆమెను పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అధైర్య పడకూడదని ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. వెంకటరమణ హాసం, విజయ, ఇరువింటి శ్రీనివాసులు, సాకలి శ్రీనివాసులు, దాస్య నాయక్ తదితరులు ఉన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

పాల్గొన్న జులపల్లి సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కడ్తాల్ మండల కేంద్రంలోని ఎస్.ఎల్.ఆర్ గార్డెన్స్ లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, కడ్తాల్ మరియు తలకొండపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు జులపల్లి లబ్ధిదారులకు చెక్కుల అందజేతఈ కార్యక్రమంలో భాగంగా జులపల్లి గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారుల కుటుంబాలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మరియు జులపల్లి సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ కలిసి చెక్కులను అందజేశారు చెక్కులు అందుకున్న జులపల్లి గ్రామ లబ్ధిదారులు ఇంద్రకంటి లక్ష్మమ్మ, ఊరదాల పద్మ,దవాడే రాములమ్మ, ఉప్పనమోని సక్కమ్మ, పై లబ్ధిదారుల కుమార్తెల వివాహాలకు సంబంధించి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను వారి తల్లిదండ్రులకు ప్రజాప్రతినిధులు ఘనంగా అందజేశారు పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు ఈ కార్యక్రమంలో



తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ముఖ్య నాయకులు, మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆడపిల్లల పెళ్లిళ్లకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి, సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ కి

## బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా నక్క మహేష్ నియామకం

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:**



భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా అధికార ప్రతినిధిగా బీజేపీ నాయకుడు నక్క మహేష్‌ను నియమించారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. వనపర్తి మున్సిపాలిటీకి చెందిన నక్క మహేష్ గత మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున 30వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేశారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న ఆయనకు జిల్లా అధికార ప్రతినిధి బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నక్క మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు డి. నారాయణతో పాటు రాష్ట్ర నాయకత్వం, జిల్లా కోర్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం, విస్తరణ కోసం సమర్థవంతంగా పనిచేస్తానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వాస్తవాలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ పోస్టర్ల తో విస్తృత ప్రచారం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

బీఆర్ఎస్ పార్టీ నూతన సభ్యత్వ నమోదు కొరకు కల్వకుర్తి నియోజకవర్గంలో భారీ ఎత్తున బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరిన ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి నియోజకవర్గం అన్ని మండలాలు, మున్సిపల్ పట్టణాలు, గ్రామాలు, తండా ప్రాంతాల్లో రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో కేసీఆర్ నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బీఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల రామారావు గారి సూచనల మేరకు కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులని నూతన ఉత్సాహాన్ని నింపుతూ ప్రతి గ్రామంలో వాల్ పోస్టర్లను మరియు వాల్ రైటింగ్స్ తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కల్వకుర్తి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు గురించి ఉప్పల వెంకటేశ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ ప్రచారం కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో బంగారు తెలంగాణ లక్ష్యసాధన కొరకు మళ్ళీ రైతు రాజ్యం రావడం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని ఆకాంక్షతో యువ నాయకులు కేటీఆర్ హరీష్ రావు నాయకత్వంలో రాష్ట్రం మరింత ముందుకు సాగాలని కల్వకుర్తి నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతోని గెలిపించి కేసీఆర్ గారికి హానుగుగా ఇవ్వాలని ఉద్దేశంతోనే కల్వకుర్తి నియోజకవర్గం సభ్యత్వ నమోదు కొరకు విస్తృత ప్రచారం చేపడుతున్నామని, తాను ఎల్లప్పుడూ పార్టీ బలోపేతానికి పనిచేస్తారని తెలిపారు.

## బడుగు బలహీనవర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం


**లబ్ధిదారుల్లకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కుమ్మరి బాలమని భర్త గుమ్మడయ్య, వద్దె జంగమ్మ,భర్త జంగయ్య భర్త యాస్మిన్ భర్త హబీబ్,భర్త సూరెడ్డి జ్యోతి భర్త రాజేందర్ రెడ్డి లకు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బడుగు బలహీనవర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,తహసీల్దార్ రమేష్ కుమార్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు వాన రాశి వెంకటేష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు

## జులపల్లి గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కడ్తాల్ మండల పరిధిలోని ఎస్.ఎల్.ఆర్ గార్డెన్స్‌లో కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ని జూలపల్లి గ్రామ సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి, గ్రామానికి సంబంధించిన పలు కీలక సమస్యలపై వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, జూలపల్లి గ్రామం నుండి చంద్రధాన వెళ్లే రహదారి రోడ్డు కు ఇరువైపులా చెట్లు వేపుగా పెరగడంతో ప్రయాణికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ రోడ్డు నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని కోరారు అదేవిధంగా, జూలపల్లి గ్రామంలో గత 6 సంవత్సరాలుగా సీలింగ్ భూములు లాక్ అయ్యి ఉండటం వల్ల స్థానిక ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారుఈ భూ సమస్యను పరిష్కరించి, తక్షణమే అన్‌లాక్ చేసేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు గ్రామ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కసి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిక

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన ఉప్పానమోని తిరుపతయ్య ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ నియోజక వర్గంలో ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీకి చేరడం జరిగింది అన్నారు. మండలంలో చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల వెంకటేష్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన వెల్దండ బీఆర్ఎస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండలంలోని సీలోని బండ తండా పోచమ్మ తండా గ్రామలలో పలు సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నేతలు మాజీ మిషన్ భగీరథ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ హైదారాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మా గ్రామాల సమస్యలను మరియు అభివృద్ధి అవసరాలను వారి దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాము అని హామీ ఇచ్చారు. ఇచ్చిన భరోసాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో, రాత్లావత్ లచ్చిరాం, తుకారం, మల్లేష్, రాంలాల్, వినోద్, సురేష్, కిరణ్, శ్రీను, చందర్, మున్నా, ఈ సమావేశంలో అజిలాపూర్ గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ ,జగన్ గౌడ్, రాజు, పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసిన గుజ్జుల మహేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

హైదారాబాద్ లోని మీర్ఖాన్ పేట్ భారత్ ఫ్యూచర్ సిటీలో ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ ఆఫ్ అథారిటీ నూతన భవన నిర్మాణ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ ఈ సందర్భంగా శాలువా తో సన్మానించారు.

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**



మాడుగుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బక్కమ్మ సుజాత మరియు సంజీవ్ నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్నమిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిమెంట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పులికంటి శ్రీను, గోవింద్, శ్రీధర్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

